విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 30, ఏప్రిల్ 2024 — 8 పేజీలు

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

కడప పార్లమెంటు బరిలో 14 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : నామినేషన్ల ఉపసం హరణ తుది గడువు అనంతరం కడప పార్లమెంట్ నియోజకవర్గానికి 14 మంది అభ్యర్థులు బరిలో నిలిచారని జిల్లా ఎన్నికల అధికారి, కడప పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.విజయ్ రామరాజు తెలిపారు. సోమవారం కడప కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, కడప పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వి.విజయ్ రామరాజు అధ్యక్షతన నామినేషన్ల ఉపసం హరణ ప్రక్రియ జరిగింది. కడప పార్లమెంటు నియోజక వర్గానికి సంబం ధించి అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ/ఉపసంహరణ అనంతరం.. మొత్తం 14 మంది అభ్యర్థులు బరిలో నిలిచారన్నారు. బరిలో నిలిచిన అభ్యర్థులకు గుర్తులను కూడా కేటాయిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో, సహాయ రిటర్నింగ్ అధికారి గంగాధర్ గౌడ్, నామినేషన్ వేసిన అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

నాడు దాయాదులు - నేడు ప్రత్యర్థులు

షర్మిలారెడ్డి, అవినాష్‌రెడ్డి మధ్య రసవత్తర పోరు

విశాలాంధ్ర-పులివెందుల: నిన్నమొన్నటి వరకు వారు దాయాదులు.. శుభ కార్యక్రమాలల్లో కలిసిమెలసి ఉండేవారు.. ఎన్నికలొస్తే కలిసికట్టుగా విజయం కోసం పోరాడేవారే.. అటు వంటి దాయాదులు నేడు ప్రత్యర్థులుగా మారారు.. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారు.. చివరకి ఎన్నికలల్లో తలపడేందుకు సిద్దమయ్యారు.. వారే వైఎస్ షర్మిలారెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, ఇరువురు చిన్నాన్నపెదనాన్న బిడ్డలు, వరుసకు సోదరసోదరీ మణులవుతారు.. దాయాదులనే సమీప బంధువులు అని కూడా పిలుస్తారు. వైఎస్ కుటుంబంలో తలెత్తిన ఆస్తుల గొడవలు దాయాదుల మధ్య చిచ్చురేపాపాయి. వచ్చే నెలలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ తరుపున ఆ పార్గీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి, వైసీపీ తరుపున సిట్టింగ్ ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డి తలపడుతున్నారు. ఈ ఎన్నికల నేపథ్యంలో వారి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేస్థాయికి వెళ్లింది. షర్మిలారెడ్డి, అవినాష్‌రెడ్డిల మధ్య నెలకొన్న పోటీ నువ్వా నేనా అన్న స్థాయికి చేరింది. వైఎస్ కుటుంబలో ఈ విధమైన గొడవలు వస్తాయని, ప్రత్యర్థులుగా మారుతారని బహుశా ఎవ్వరూ కలలో కూడా ఊహించి ఉండరు. రాజకీయాలల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరన్న అంశం సరాసరి వైఎస్ కుటుంబంలోనే చోటు చేసుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. 2014, 2019 ఎన్నికలలో ఘన విజయం సాధించిన అవినాష్ రెడ్డి ముచ్చటగా మూడోసారి 2024 ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలనే తపన అవినాష్ రెడ్డిలో కనిపిస్తోంది. అదేవిధంగా రాజన్న బిడ్డగా వైయస్ షర్మిల రెడ్డి కూడా ప్రతిష్ట కోసం తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నారు. కడప ఎంపీ అభ్యర్థికి నియోజకవర్గాల ఓటర్లే కీలకంగా కానున్నారు. అభ్యర్థులు ఇరువురు పులివెందుల వాసులే కావడంతో వారి మధ్య పోటీ మరింత రసవత్తరమైంది. 1953లో కడప పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడింది నుండి ఇప్పటివరకు ఉప ఎన్నికతో సహా మొత్తం ఎన్నికలు జరిగాయి. ఇందులో నాలుగు సార్లు కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులు, ఒక్కసారి తెలుగుదేశం పార్టీ, మూడుసార్లు వైసిపి అభ్యర్థులు, మిగిలిన అన్ని పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. ఎన్నికల ప్రచారంలో వారి వారి మేనిఫెస్టో అంశాల ఆధారంగా దూసుకెళ్తున్నారు. ముఖ్యంగా వైసిపి మేనిపెస్టో విషయానికి వస్తే పాత పథకాలనే కొనసాగిస్తూనే, మరికొన్ని పథకాలకు మెరుగులు దిద్దింది. ఇవే అంశాలను ఆ పార్టీ శ్రేణులు ప్రజాక్షేత్రంలోకి తీసుకువెళ్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే ప్రత్యేక హెూదా, పోలవరం, రాజధాని నిర్మాణ బాధ్యత, కడపకు ఉక్కు పరిశ్రమ మరిన్ని అంశాలతో పాటు ఏడాదికి ఒక్కొక్క పేద మహిళకు లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామంటూ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎంపీ అభ్యర్థులుగా షర్మిలా రెడ్డి, అవినాష్ రెడ్డి లతోపాటు ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా రెడ్డి భూపేష్ రెడ్డి, ఈ పరిణామ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా కడప పార్లమెంటు స్థానం పైనే అందరూ దృష్టి కేంద్రీకరించారు. కడప జిల్లా పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఆయా పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. అవినాష్ రెడ్డి అలాగే షర్మిలారెడ్డిల మధ్య ఏదైనా క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశం ఉందా అన్న చర్చ కూడా నడుస్తోంది. దీంతో ఇరువురి పరిస్థితి ఉత్కంఠతకు దారితీస్తోంది. రాజన్న బిడ్డగా గెలుపు షర్మిలమ్మకే అవకాశం ఎక్కువగా ఉందని కొందరు, అవినాష్ రెడ్డికి కూడా విజయ అవకాశాలు ఉన్నాయనే వాళ్ళు మరికొందరు ఉన్నారు. వీరిద్దరి మధ్య పోటీ అనివార్యమైన నేపథ్యంలో టిడిపి అభ్యర్థికి కూడా విజయం దక్కే అవకాశాలు ఉన్నట్లు సామాజిక విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనా కడప పార్లమెంటు పరిధిలో ఇరువురు సమీప దాయాదుల మధ్య నెలకొన్న ఎన్నికల సంగ్రామంలో ఓటరు దారెటు అన్న అంశం రాష్ట్ర వ్యాప్తంగా చర్చ నడుస్తోంది. ఓటరు తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సిందే.

జిజిహెచ్‌లో సర్వంవారే.. అలజడి..

సర్దుకు పోదామని సమీక్ష
విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర:-కడప: కడప జిజిహెచ్ లో సర్వం వారే అనే వార్త అలజడి రేపింది. జిజిహెచ్ లోని పరిపాలన విభాగంలో ఇద్దరు సీనియర్ అసిస్టెంట్ల పాత్ర పై సోమవారం విశాలాంధ్రలో "సర్వజన ఆస్పత్రిలో సర్వం వారే "అనే శీర్షికన వార్త ప్రచురితమైంది.దీంతో అక్కడ కొందరు అలజడికి గురయ్యారని సమాచారం. వార్త రావడంతో అధికారులు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసుకొని ఏమైనా సమస్యలు ఉంటే సర్దుబాటు చేసుకోవాలి కానీ పత్రికల్లో వచ్చే దాకా వెళ్ళకూడదు అని సూచించినట్లు సమాచారం. జిజిహెచ్ సూపరిం టెండెంట్ ఛాంబర్ లో ఈ మేరకు సమావేశమై విశాలాంధ్ర కథనం వార్త రావడం పై సూపరింటెం డెంట్ డాక్టర్ రమాదేవి పరిపాలన విభాగం సిబ్బంది తో మాట్లాడి ఏవైనా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురా వాలన్నాట్లు తెలిసింది.మన సమస్యలు మనమే తీర్చుకోవాలని, ఈరోజు వచ్చిన వార్తపై డియంఈ జిజిహెచ్ (రిమ్స్) ఉన్నతాధికారులను వివరణ అడిగారని కూడా అన్నట్లు తెలిసింది.

జిల్లాలో ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరం

- ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పనితీరు ప్రశంసనీయం: రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరమని, ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది పనితీరు ప్రశంసనీయమని రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం, (ఐఆర్ఎస్) (రిటైర్డ్) పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక రాయచోటి కలెక్టరేట్లోని స్పందన హాల్ నందు జాతీయ ఎన్నికల కమిషన్ చే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులుగా నియమింపబడ్డ నీనా నిగం (ఐఆర్ఎస్) (రిటైర్డ్), జిల్లాకు కేటాయించ బడిన సాధారణ పరిశీలకులు ఓం ప్రకాష్ బంకర్, (ఐఏఎస్), ఎన్నికల వ్యయ పరిశీలకులు రవీందర్ కుమార్ (ఐఆర్ఎస్), ఎస్.జి.మూన్, (ఐఆర్ఎస్), వైభవ్ శుక్ల (ఐఏఏఎస్) లకు అన్నమయ్య జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ..... ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నా మన్నారు. ఎం సి సి, వ్యయ పర్యవేక్షణ, సమాచార సాంకేతికత, ఈవీఎం ల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ ల నిర్వహణ, ఎంసి ఎం సి తదితర అంశాలకు నోడల్ ఆఫీసర్లను కేటాయిం చామని వారికి వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు స్వాధీ నం చేసుకున్న మరియు విడుదల చేసిన డబ్బు, మద్యం తదితర అంశాలపై ఆమెకు వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు మాట్లాడు తూ.... భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎన్నికలలో పోటీ చేయబోయే ప్రతి ఒక్క అభ్యర్థికి సమాన అవకాశాలు ఉండాలని అటువంటి సమాన అవకాశాలను కలిగించడంలో ఎన్నికల సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొ న్నారు. గతంలో జరిగిన అనుభవా లను దృష్టిలో పెట్టుకుని ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి తదితర బృందాల నిఘా ఏర్పాట్లు బాగున్నాయని వీటిని ఇలాగే కొనసాగిం చాలన్నారు. అన్న మయ్య జిల్లాలో ఎన్నికల కు సన్నద్ధత సంతృప్తికరంగా ఉందని, ఎన్నికలకు కేటా యించిన సిబ్బంది పనితీరు ప్రశంస నీయమని, ఇదే సన్నద్ధతను ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవం తం చేయాలన్నారు. ఈ సమావేశం అనంతరం, సార్వత్రిక ఎన్నికల కొరకు కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ ను రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం (ఐఆర్ఎస్), (రిటైర్డ్) పరిశీలించి, ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

నగరిగుట్టలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం నగర గుట్ట ప్రాంతంలో వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది, నగిరిగుట్ట ప్రాంతం సున్నం బట్టి వీధికి చెందిన కొంతమంది వైసీపీ నాయకులు పార్టీని వీడి సైకిల్ ఎక్కా రు. రామాంజి, సుమంత్, బాబు, సాయి, కుమార్, చౌడయ్య, బాలజగ న్నాథ్ రెడ్డి, కుళ్లాయప్ప ,అసలామ్, సాయి చరణ్ రెడ్డి, చెన్నారెడ్డి గారితో సహ పలు కుటుంబాలు పులివెందుల టీడీపీ కూటమి ఎమ్మె ల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) గారి సమక్షంలో వైసీపీని విడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి కండువాలు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

వడదెబ్బతో ఒకరు మృతి

విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం మం డలం లింగంపల్లి గ్రామంలో నివాసమున్న పసుపులేటి నాగేంద్ర (24) ఆదివారం మధ్యా హ్నం లింగంపల్లి నుం డి ద్విచక్ర వాహనంలో వెళుతుండగా దేగలవారిపల్లె వద్ద ఒక్కసారిగా కుప్ప కూలిపోయినట్లు స్థానికులు సమాచారం ఇవ్వడంతో వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన 108 వాహనంలో సిద్దవటం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. మృతునికి రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అతికారికృష్ణ, స్థానిక సర్పంచ్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, మృతిని పార్టీవ దేహానికి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులుకృష్ణ మాట్లాడుతూ వారి కుటుంబానికి అన్ని విధాల ఆదుకుంటానని మృతి చెందిన నాగేంద్ర ఆత్మ శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులుత్వరగా కోలుకోవాలని ఆయన అన్నారు. స్థానిక సర్పంచ్ ప్రతినిధి వెంకటే శ్వర్లు మాట్లాడుతూ మృతి చెందిన నాగేంద్ర కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అకస్మాత్తుగా ద్విచక్ర వాహనంలో కడప వెళుతూ మార్గమధ్యంలో కుప్పకూలి మృతి చెందాడని ఆటో నడుపు కుంటూ జీవనం సాగించేవారని మృతిని కుటుంబానికి తక్షణమే మండల అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపి ఆదుకోవాలని అన్నారు. స్థానికులు మాట్లాడుతూ మృతి చెందిన నాగేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని తెలియజేశారు.

కూటమి అభ్యర్థి రోశన్నను గెలిపించుకుందాం

విశాలాంధ్ర-అట్లూరు : మం డలం లోని అట్లూరు గ్రామం లో సోమ వారం టిడిపి నాయ కులు జనసేన నాయకులు బిజెపి నాయకులు కలిసి ఎన్డీఏ కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నకి కమలం గుర్తుకు, అలాగే కడప పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి చదిపిరాల భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుకుఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించ వలసిందిగా అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బొవిళ్ళ జయ కృష్ణారెడ్డి, ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కాన్వాస్ తిరగడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉప్పుతి రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, వేణు, అట్లూరు కృష్ణయ్య, మణ్యం మహేశ్వర్ రెడ్డి, బొవిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి, బోవిల్ల సుధాకర్ రెడ్డి, ఈటె మస్తానయ్య, పెంచలయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

వైసీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : చాపాడు మండలంలోని లక్ష్మీ పేట గ్రామానికి చెందిన మహేశ్వరి ట్రావెల్స్ సునీల్ కుమార్ రెడ్డి, గురు రెడ్డి, భాస్కర్ రెడ్డి, చంద్ర ఓబుల రెడ్డి, గురు మోహన్ రెడ్డి, చంద్ర రెడ్డి, గురువి రెడ్డి, తదితరులు వైఎస్ఆర్సిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నుండి వై.యస్.ఆర్.సిపిలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు సీఎం జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి ప్రజల స్వచ్ఛందంగా వైసీపీ పార్టీలోకి వస్తున్నారని అన్నారు.

26వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 26 వ డివిజన్ చిగురుపాటి త్యాగరాజు ఆధ్వర్యంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావా లంటూ సోమవారం డివిజన్లోని స్కావెంజర్స్ కాలనీ కొత్త కొట్టాలో నిర్మల కాన్వెంట్ రాజరాజేశ్వరి గుడి ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ హరేంద్రనాథ్ ప్రజలకు అన్ని విధాల మేలు చేసిన ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమని మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించి ముఖ్యమంత్రి చేసుకునే అవకాశం మన చేతుల్లోనే ఉందని అన్నారు అనం తరం డివిజన్ ఇంచార్జ్ చిగురుపాటి త్యాగరాజు మాట్లాడుతూ కడప నగరాన్ని అన్ని విధాల అభివృద్ధికి సహకరించిన ఎంపీ అవినాష్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషను ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు మా డివిజన్ లోని స్కావెంజర్స్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా మాకు ఎటువంటి పత్రాలు లేకుండా నివాసముంటున్న మా కాలనీ వాసులకు చిరకాల కోరిక నెరవేరింది అంటే అది మా నాయకుల దయ అని అన్నారు. మా డివిజన్లో ఎటువంటి సమస్యలు ఉన్న వెంటనే మాకు అన్ని విధాల చేయూతనిస్తున్న మా నాయకులకు మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో అబ్బిశెట్టి వెంకటేశ్వర్లు, దాసరి శివ, ప్రసాద్. మాజీ కార్పొరేటర్ శ్రీరాములు బండారు శివకేశవ ఆడవాల రామకృష్ణ, మండల శ్రీనివాసులు, మస్తాన్ రాయల్, ఉమేష్, కిరణ్, రెడ్డి ప్రసాద్, కోఆప్షన్ నెంబర్ పత్తి రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్ ఉమామహేశ్వరి, మాజీ కౌన్సిలర్ స్వర్ణ కుమారి, కార్యకర్త మల్లేశ్వరి, వైసిపి అభిమానులు కార్యకర్తలు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉమ్మడి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

విశాలాంధ్ర-రామాపురం: త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి. రాజంపేట బిజెపి పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకానాథ్ రెడ్డి కార్యకర్తలతో అన్నారు. స్థానిక రామాపురం లోని ద్వారకనాథ్ రెడ్డి స్వగృహంలో సోమవారం టిడిపి నాయకులు కార్యకర్తలతో ఆత్మీ య సమావేశం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమా వేశానికి నల్లగుట్టపల్లి కసిరెడ్డి గారి పల్లి. గువ్వల చెరువు. రాచపల్లి. చిట్లూరు. హసనాపురం గ్రామాల నాయకులు. కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో రాయ చోటి నియోజకవర్గంలో తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి రాజంపేట బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కి భారీ మెజార్టీతో ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆయన కార్యకర్తలను కోరా రు. యువతకు విద్య. ఉద్యోగా. రాష్ట్ర అభివృద్ధి. పిం ఛన్లు పలు రకాల సంక్షేమం పథకాలు. విద్యార్థుల భవిష్యత్తు కావాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే అన్ని అభివృద్ధి కార్యక్ర మాలు జరుగుతాయి అన్నారు. నియోజక వర్గంలోని అన్ని మండ లాలలో ప్రజలు టిడిపి వైపు ముగ్గు చూపు తున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో చేసిన అరాజకాలు భూ అక్రమాలు ప్రజలపై అక్రమ కేసులు ప్రజలను భయపెట్టి భ భ్రాంతులకు గురి చేసిం దన్నా రు. ఈ విషయాలన్నీ కూడా ప్రజల్లో నెట్టుకుపో యా యని ఈ వైఎస్ఆర్సిపి పాలన వద్దం టూ ప్రజలు తెలుగుదేశం పై ముగ్గు చూపుతు న్నారన్నారు. రాష్ట్రం లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు రాయ చోటి ఎమ్మెల్యేగా రాంప్రసాద్ రెడ్డి రాజంపేట ఎంపీ అభ్యర్థిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లను భారీ మెజారిటీతో ప్రజలు ఓటు వేసి గెలిపి స్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ అంజనారెడ్డి. రామచంద్ర రెడ్డి సూరం శివారెడ్డి. శంకరయ్య . దేరంగుల శ్రీనివాసు లు. సిలేకాంపల్లి శివారెడ్డి. గోవిందరెడ్డి . ధర్మయ్య .హరిప్రసాద్. దుర్గాప్రసాద్. రెడ్డయ్య. పాపయ్య. రామాంజనేయులు. దేవయ్య. పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున సిపాలిటీ 2వ వార్డు శెట్టి వారిపల్లి గ్రామానికి చెందిన నాదెండ్ల వీరయ్య, కల్వాపల్లి సిద్దయ్య, కొవ్వూరు సుబ్బారాజు సిద్దిక్, గౌస్ మొహిద్దీన్, ఖాసిం తదిత రులు వారి అనుచరులు 20 కుటుంబాలు మైదుకూ రు నియోజకవర్గం ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షు లు దాసరి బాబు, ధనపాల జగన్, మధుసూదన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, కొండారెడ్డి, నరసింహులుతో పాటు సీనియర్ తెదేపా, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. అలాగే దువ్వూ రు మండలం చింతకుంట పంచాయతీ సం కటి తిమ్మా యపల్లె గ్రామా నికి చెందిన పోలు వీరమ్మ, ఉసేన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రామసిద్దయ్య, గగ్గుటూరు హుస్సేనయ్య, హుస్సేన్ వల్లి, పాల దస్తగిరి, లాల్ బాషా, పెద్దలాల్ బాషా, చాంద్బాషా, జమాల్ బాషా తదితరులు వారి అనుచరులు 50 కుటుంబాలు మైదుకూరు నియోజకవర్గం ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు బి. బోరెడ్డి వెంకటరమణ రెడ్డి, పుట్టా ప్రభాకర్, పోలు మోహన్ రెడ్డి, రామచంద్ర, రమేష్, రాంబాబుతో పాటు సీనియర్ తెదేపా, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

వైసీపీ ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ముఖ్యమంత్రి జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాల సంతోషం నెలకొన్నది.సంక్షేమం, అభివృద్ధి అందించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, రాజంపేట పార్లమెం ట్ సభ్యులు లోక్ సభ ఫ్లోర్ లీడర్ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రగతికి బాటలు వేయాలని జెడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, వైసిపి గిరిజన సంఘం సీనియర్ నాయకులు పాలెంకోట చంద్రయ్య కోరారు.ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి అధ్వర్యంలో సోమవారం అనంతరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో ని తూర్పుపల్లి ఎస్టీ కాలనీ, తుంగా వాండ్లపల్లి ఎస్టీ కాలనీ, నారాయణరాజుపోడు ఎస్టీ కాలనీల్లో ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి వైసిపి అభివృద్ధి పథకాలకు సం బంధించిన మ్యానిఫెస్టో కరపత్రాలను అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. మాజీ జెడ్పిటిసి పాలెవు శ్రీనివాసులు,ఎన్ కొత్తపల్లి సర్పంచ్ శైలజ,పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు చలంపాలెం సరస్వతి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎస్ఎంఎస్ సిబ్బంది రక్తదానం

విశాలాంధ్ర-పులివెందుల: వేముల మండలం యురేనియం ప్రాజెక్ట్ లోని ఎస్ఎంఎస్ కం పెనీ దివంగత చైర్మన్ అభయ్ సంచేటి జయంతి సందర్భంగా సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ఎస్ఎంఎస్ కంపెనీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఖలీల్ సౌదాగర్, ప్రాజెక్ట్ హెడ్డికె చౌదరి, వైయస్ఆర్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ విగ్నేష్,హెచ్ఓడి డాక్టర్ వరలక్ష్మి,రక్తనిధి మెడికల్ ఆఫీసర్ రేవతి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 100 మంది పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన ఎస్ ఎం ఎస్ అధికారులు,ఉద్యోగులు తదితర సిబ్బం దిని ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమం డాక్టర్ వైయస్ ఆర్ మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ డాక్టర్ రమణయ్య,డాక్టర్ కేశవ్, డాక్టర్ షరీఫ్, డాక్టర్ మేఘన, డాక్టర్ శంకర్ రెడ్డి, డాక్టర్ మహేష్,ఎస్ ఎం ఎస్ అసిస్టెంట్ మేనేజర్ పవన్ కుమార్ రెడ్డి, కో ఆర్డినేటర్ సురేష్ కుమార్ రెడ్డి, రక్తనిధి, సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వరదకు మద్దతుగా అమల్ రెడ్డి ప్రచారం

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరద రాజుల రెడ్డికు మద్దతుగా సోమవారం ఆయన మనవడు మెట్టుపల్లె అమల్ రెడ్డి అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్, వైఎంఆర్ కాలనీ పార్కుల నందు ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన వాకింగ్‌కు వచ్చిన వారికి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు తమ రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాని కోరారు. ఈ ప్రచారంలో చీమల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల రోడ్ షో విజయవంతం చేయండి

విశాలాంధ్ర-కొండాపురం: ఎన్‌డీఏ కూటమి తరపున బీజేపి నుండి జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థిగా ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ తరపున కడప పార్లమెంట్ అభ్యర్థిగా భూపేష్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు, మే 13వ తేదిన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా లక్ష్యంగా కూటమి అభ్యర్థులు కొండాపురం మండలంలో చేపట్టే రోడ్ షో విజయవంతం చేయాలని చదిపిరాళ్ల శివనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ షో కార్యక్రమం మండలంలోని ఎస్.తిమ్మాపురం గ్రామం నుండి ప్రారంభమై లావనూరు, పొట్టిపాడు, టి.కోడూరు, దత్తాపురం, తాళ్ల ప్రొద్దుటూరు, కొండాపురం, గండ్లూరు, చౌటిపల్లి వరకు కొనసాగే రోడ్ షోలో తెలుగుదేశం, బీజేపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఇంటింటి ప్రచారంలో తేదేపా నాయకులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని పలుగురోళ్ల పల్లె పంచాయతీలో ఇంటింటి ప్రచారంలో మైదుకూరు టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ను గెలిపించాలని పుట్టా ఆనంద్ యాదవ్ పుట్టా సొంత పంచాయతీలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సంధభ్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడు రావాలని, ఎన్డీఏ కూటమి అభ్యర్థు లను గెలిపించాలని కోరారు. మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, రామసు బ్బారెడ్డి, సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి, శ్రీయపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఎల్లటూరు సాంబశివారెడ్డి, రవీంద్రారెడ్డి, బాల నరసింహారెడి&్డ, గుర య్య, బసిరెడ్డి దుగ్గిరెడ్డి, ఎర్రంపల్లి చిన్న రవి, రమణయ్య యాదవ్, మలెల్ల బాలకృష్ణ, ఓబుల్‌రెడ్డి, లగసాని గంగారాజు, జనసేన, బీజేపి నాయకులు పాల్గొన్నారు.

పుట్టా సమక్షంలో తేదేపాలో చేరిక

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని ముడమాల గ్రామ పంచాయతీలోని పలు కుటుంబాలు వైసీపీలో నుండి తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు. రమణారెడ్డి, బాల చెన్నారెడ్డి, భద్రుడు, సిద్ధయ్య, రామయ్య, నాగేంద్ర, నరసింహులు, ప్రభాకర్, రాయప్పవారి అనుచరులు పుట్టా కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా పుట్టా సుధాకర్ మాట్లాడుతూ అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని, ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వారికి ఏఐటీయూసీకి సంబంధం లేదు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: టిడిపిలో చేరిన వారికి ఏఐటీయూసీకి సంబంధం లేదని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు వై.హరి ఒక ప్రకటనలో తెలిపారు. నిన్నటి దినం ఆటోడ్రైవర్లు నరసింహులు, గురుస్వామిలు ఏఐటీయూసీ పట్టణ నేతలని తమకు తాము టిడిపి వారికి చెప్పుకొని టిడిపిలో చేరినట్లు వచ్చిన వార్తలను ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు వై.హరి ఖండించారు. నరసింహులు, గురుస్వామిలు ఏఐటీయూసీలో ఎటువంటి బాధ్యతలను తాము ఇవ్వలేదన్నారు. వారి స్వార్థం కోసం వారు వెల్లారే తప్ప ఏఐటీయూసీకి వారికి ఎటువంటి సంబంశం లేదని, ఆటోడ్రైవర్లు కూడ వీరిని విశ్వసించి మోసపోవద్దని తెలిపారు.

రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టండి

:టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరద

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్రంలో అరాచక పాలనను తరిమికొట్టాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పెద్దశెట్టిపల్లె పంచాయతీ శంకరాపురం నందు వరదరాజుల రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. మే 13వ తేదిన జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా భూపేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మార్కెట్ యార్డు మాజీ చైర్మెన్ రామిరెడ్డి, మారుతీ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, ధనిరెడ్డి సుబ్బారెడ్డి, నాగమునిరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అనాధ శవానికి అంత్యక్రియలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరులో బాలే నాగార్జున రెడ్డి అనే వ్యక్తి గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అనారోగ్యంతో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్ రావును సంప్రదించగా వారు వెంటనే స్పందించి సోమవారం సాయంత్రం 5గంటలకు హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కారణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మణ్‌రావు, ప్రెసిడెంట్ సుబహాన్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్ర, సెక్రటరీ నరేంద్రకుమార్, అహమద్ హుస్సేన్, కృపఅగ్ని షారున్ ట్రస్ట్ సభ్యులు సుమన్‌బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

కొండారెడ్డి సమక్షంలో 30కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర -ప్రొద్దుటూరు: సంజీవనగర్‌కు చెందిన 30కుటుంబాలు గాలిపోతుల సుదర్శన్ ఆధ్వర్యంలో టీడీపీ యువ నాయకుడు నంద్యాల కొండా రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గాలిపోతుల కృష్ణఫర్, దియాకుమార్, గాలిపోతుల ఏసన్న, ఏటూరి వెంకటయ్య, కోగటం మణికుమార్, కంసలా వినయ్‌కుమార్, గాలిపోతుల నీలమ్మ, బీరం సుభద్ర, తిట్ల సుశీల, మంచాల విజయలకు కొండారెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. పెద్దాయన గెలుపుకోసం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు రమణ, యేసోబు, ఆనందరావు, రామాంజనేయులు, మద్దిలేటి, ఏసన్న, చెన్నయ్య, రజకులాయప్ప, నాగరాజు, పరమేషు, తిట్ల దానియేలు, జనసేన నాయకులు పత్తి శివకళ్యాన్ పాల్గొన్నారు.

విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల కేంద్ర పరిధిలోని స్ధానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విధ్యార్ధులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని 2003-2004 సంవత్సరాల 10వ తరగతి బ్యాచ్ విధ్యార్ధులు కలిసి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను ఘణంగా సన్మానించి తీపి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంటే మూల స్ధంబాలని, ఎంత పొజిషన్‌లో ఉన్న విద్య నేర్పిన గురువులను మర్చిపోరాదని అన్నారు. ఉపాధ్యాయులు ఎప్పటికి పిల్లలు ఒక పొజిషన్‌లో ఉండాలని కోరుకుంటారని, పిల్లలను ఎప్పటికి మర్చిపోలేను అని పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి దేవి, సావిత్రి, పూలే మర్చిపోలేని అక్షరాలను బీజం నింపిన మహనీయులని కొనిఆడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, ప్రభావతిలు, విధ్యార్ధిని విధ్యార్ధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: ఈశ్వర్ రెడ్డి నగర్‌లో ప్రొద్దుటూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి నజీర్ ఆహ్మద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 8 పథకాలతో ప్రజల వద్దకు వస్తుందన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో కడప ఎంపీ అభ్యర్ధి వైఎస్ షర్మిలారెడ్డిని, ప్రొద్దుటూరు నుండి తనను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ ప్రచారంలో సీపీఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు సూర్యవంశియాదవ్, మండల అధ్యక్షుడు రామాంజ నేయులు, లాజం తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్ధులను గెలిపించండి

విశాలాంధ్ర-కొండాపురం: మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్ధిగా చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి బీజేపీ నుండి పోటి చేస్తున్నందున కమలం పువ్వు గుర్తుకు కడప పార్లమెంట్ అభ్యర్ధిగా తెలుగుదేశం తరపున పోటీ చేస్తున్న భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చదిపిరాళ్ల శివనారాయణ రెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని రామిరెడ్డిపల్లె, మచ్చుమర్రి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ నాగేశ్వర రెడ్డి, రంగారెడ్డి, గంగాధర్ రెడ్డి, నరసింహారెడ్డి, రమణారెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

వృద్ధులకు ఇంటి దగ్గరే పింఛన్లు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేష్‌లో పింఛన్ల కోసం బ్యాంకుల ద్వారా పంపిణీ చేయడం దుర్మార్గమని, ఆంధ్రప్రదేష్ ప్రభుత్వం ఆలోచన చేయాలని, చాలా మంది వృధ్ధాప్య పింఛన్లు వారు బ్యాంకులకు పోలేరని, బ్యాంకులకు పోయిన వారికి చదువురాదని, బ్యాంకర్లు సంతకం పెట్టాలని అడుగుతారని, సంతకానికి వేరొక వ్యక్తి ష్యూరిటి ఉండాలని చెబుతున్నారని ఇటువంటి విశయాలు వృధ్ధులకు తెలియదని వృధ్ధులకు తక్షణం ఇంటి దగ్గరే పెన్షన్లు పంపిణి చేయాలని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకొంతమంది ఇంటి దగ్గరే మంచంలో పడిపోయి ఉన్నారని వారు కూడ బ్యాంకు వద్దకు పోవాలని కొంతమంది చెబుతున్నారని, మార్గదర్శకాలు సరిలేవని, వృధ్ధుల విశయంలో తక్షణం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని ప్రతాప్ రెడ్డి తెలిపారు.

ఆది, భూపేష్‌లను ఆశీర్వదించండి

ఎన్నికల ప్రచారంలో కూటమి శ్రేణుల వినతి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధి లోని చిన్నదం డ్లూరు గ్రామ పం చాయతీ, హనుమనగుత్తి గ్రామ పంచా యతీ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీ, వైకోడూరు గ్రామాలలో సోమవారం కూటమి శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరికి ఆయా ప్రాంతాల్లో సాదర స్వాగతం లభించింది. కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా ఆదినారా యణరెడ్డిని, సైకిల్‌గుర్తుపై ఓటు వేసి కడప ఎంపీగా భూపేష్‌రెడ్డిని గెలిపించాలని వారు ఈ సందర్భంగా వినతి చేశారు. జరగనున్న ఎన్నికల్లో వైకాపాను భూస్థాపితం చేయడం ద్వారా కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని వారు కోరారు. ఆయా కార్యక్రమాలలో మాజీ మంత్రి ఆది సతీమణి అరుణమ్మ, తోడుకోడళ్లు రమణమ్మ, సీతమ్మ, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నదండ్లూరు లో ఆది సోదరుడు చదిపిరాళ్ల రామాం జనేయరెడ్డి, చదిపిరాళ్ళ గోపాల్‌రెడ్డి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

ఘనంగా యువనేత జన్మదిన వేడుక

జగదీష్‌కు పలువురు శుభాకాంక్షలు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపా లిక నాలుగవ వార్డు కూట మి ప్రతినిధి, ప్రముఖ వ్యాపారవేత్త సిరిగిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుక ఇక్కడ ఘనంగా జరిగింది. పార్టీ కార్య కర్తలు, టీడీపీ అభిమానులు జన్మదినోత్సవాన్ని పురస్కరిం చుకొని కూడళ్లలో జగదీష్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సన్నిహితుల సమ క్షంలో జగదీష్ భారీ కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. జగదీష్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని వారు ఆకాంక్షిం చారు. కార్యక్రమానికి రాజకీయ, వ్యాపా ర, వాణిజ్య రంగాలకు చెందిన ప్రముఖులు హాజరై జగదీ ష్‌కు శు భాకాంక్షలు తెలిపారు. జగదీష్ ఆహుతులకు పెద్ద ఎత్తున విందు భోజనం ఏర్పాటు చేశారు.

ప్రైవేట్ ఆసుపత్రులపై తనిఖీలు

విశాలాంధ్ర - కడప : రాష్ట్ర కమిషనర్ ఆదే శాల మేరకు కడప జిల్లా లోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఫైర్ సేఫ్టీ కి సంబంధించి పరికరాలు ఏ విధముగా పని చేస్తున్నాయి అని కడపలోని హోలిస్టిక్ హాస్పిటల్, అరు ణాచల హాస్పిటల్ మరియు పుష్పగిరి కంటి హాస్పిటల్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు తనిఖీ చేయడం జరిగినది .ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకా రం ఫైర్ ఎస్.ఓ.సి అన్ని డాక్యుమెంట్లు తప్ప నిసరిగా ప్రతి ఆసుపత్రిలో అందు బాటులో ఉంచాలన్నా రు. ఆసుపత్రిలో పనిచేయుచున్న ప్రతి ఒక్క స్టాప్ కి ఏదైనా అగ్గి ప్రమాదం సంభవిం చిన ప్పుడు ఆ ప్రమాదము నుండి కాపాడుటకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహ న కల్పించ వలెనని చెప్పా రు. ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్స్ మరియు లైసెన్సులు ఎప్పటి కప్పుడు రెన్యువల్ చేయించు కోవాలని జిల్లా వైద్య మరి యు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. నాగరాజు హెచ్చ రిం చారు. ఈ తనిఖీ ల్లో డాక్టర్ ఉమా మహేశ్వర కుమా ర్ , డాక్టర్ బాల ఆంజనేయులు కుమారి పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల నమ్మకం జగన్

కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి.అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల వారి నమ్మకం జగన్మోహన్ రెడ్డి అని కడప ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్ భాష అన్నారు సోమవారం నగరంలోని 29వ డివిజన్ కార్పొరేటర్ జిలాన్ , రిజ్వాన్, ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. డివిజన్ లోని 2వ గాంధీ బొమ్మ చాంద్ పిరి గుమ్మస్ దర్గా వద్ద నుండి గడప గడపకు వెళ్లి వైస్సార్సీపీ పార్టీ జగనన్న చేసిన రాష్ట్ర అభివృద్ధిని ప్రజలకు వివరించి మళ్ళీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వేయించి వైస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆకాండ మెజారిటీతో గెలుపించాలని కోరడమైనది. రాష్ట్ర ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి వైపే చూస్తున్నారని తెలిపారు గతంలో చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలలో ఏ ఒక్కటి చేయలేదని తెలిపారు జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు ఇచ్చిన హామీలలో 98% పూర్తి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుం దన్నారు అధికారం లోకి రాగా నే కులం మతం ప్రాంతం పార్టీలు ఇవేవీ చూడ కుండా ప్రతి ఒక్కరికి సంక్షేమాలు అందే విధంగా పరిపాలన చేశారని తెలి పారు. ఇటువంటి నాయ కుడిని మళ్లీ ముఖ్య మంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు ఈ ఎన్ని కల ప్రచారం కార్యక్రమంలో నాయకు లు, డాక్టర్ సుహేల్ అహ్మద్, ఉమైర్ జువెలర్స్ అధినేత అల్లా బకాష్, తౌహీద్ ఖాన్ 28 డివిజన్ కార్పొరేటర్ ఆరిపుల్లా డిప్యూటీ మేయ ర్లు,కార్పొరేటర్లు,రాష్ట్ర చైర్మన్లు, డైరెక్టర్లు,నాయకులు, మం డల అధ్యక్షులు,జిల్లా మరియు నగర అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు,మహిళా నాయకురాలు, అభిమానులు, మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

నల్లపురెడ్డిపల్లిలో బిటెక్ రవికి ఘనస్వాగతం

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి లో పులివెం దుల అసెంబ్లీ ఎన్డీయే కూటమి అభ్యర్థి బిటెక్ రవికి ఘనస్వాగతం లభించింది. ఎన్నికల నేపథ్యంలో ప్రచారం నిమిత్తం వెళ్లిన బిటెక్ రవికి ఆ ప్రాంత టీడీపీ నాయకులు బ్రహ్మరథం పట్టారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున నీరాజనం పట్టారు. అనంతరం బిటెక్ రవి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ ప్రవేశపెట్ట నున్న సూపర్‌సిక్స్ పథకాలను ఆయన గడప గడపకు వివరించారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో అసెం బ్లీ అభ్యర్థిగా తనకు అలాగే కడప లోక్‌సభ అభ్యర్థి భూఫేస్‌రెడ్డికి ఓట్లు వేయించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఆయన వెంట ఆ పార్టీ నాయకులు, ఉన్నారు.

మోసాల బాబుని నమ్మొద్దు: వైసీపీ

విశాలాంధ్ర-లింగాల: రాబోవు ఎన్నికల్లో ప్రజలను మోసగించేందుకు వస్తున్న మోసాలబాబును నమ్మొద్దని లింగాల మండల వైసీపీ ఇన్‌చార్జి డాక్టర్ అభిషేక్‌రెడ్డి వెల్లడించారు. లింగాల మండలం బోనాల గ్రామంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మరోసారి ప్రజలను మోసగించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చేందుకు ఆచరణకు సాధ్యంకాని మేనిపెస్టోను రూపొందించారన్నారు. ప్రజలను మోసం చేసేందుకు మనముందుకు చంద్రబాబును ఎవ్వరూ నమ్మద్దని తెలిపారు. ప్రజలను మరోసారి నయవంచనకు గురిచేసి ఆచరణకు సాధ్యంకాని అంశాలను మేనిపెస్టోను రూపొందించి మాయ చేసేందుకు చంద్రబాబు సమాయాత్తమయ్యారన్నారు. అయితే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణకు సాధ్యమయ్యే హామీలను మాత్రమే మేనిపెస్టోలో రూపొందించారన్నారు. ఈ మేనిపెస్టోతోనే జగన్ ప్రజల ముంగిటకు వస్తున్నారన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కడప లోక్‌సభ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

నకిలీ రత్నాలను నమ్మేదిలేదు

విశాలాంధ్ర-లింగాల: ముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టనున్న నకిలీ రత్నాలను నమ్మేదిలేదని పులివెందుల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి బిటెక్ రవి స్పష్టంచేశారు. లింగాల మండలం అంబకపల్లెకు చెం దిన వైసీపీ నాయకులు బండి గంగాధర్‌రెడ్డి, మీలిగ రామ్మో హన్‌లు సోమవారం టీడీపీలో చేరారు. ఈ సంద ర్భంగా పార్టీలో చేరిన వారిని పులివెందుల టీడీపీ కార్యాలయంలో బిటెక్ వరి సాదరంగా ఆహ్వానించారు. జగన్ ప్రవేశపెట్టిన మేనిపెస్టోలో అన్నీ అపద్దాలన్న విషయం ప్రజలకు తెలిపిపోయిం దన్నారు. మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో క్రిష్టిపాటి రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం అభివృద్ధి టిడిపి కూటమితోనే సాధ్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : సంక్షేమం అభివృద్ధి టిడిపి కూటమితోనే అభివృద్ధి సాధ్యమని కూటమి నాయకు లు మలిశెట్టి ముర ళీధర్ గౌడ్, నార్జాల హేమరాజ్, బత్తిన ఆనంద్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం కోడూరు టౌన్ లోని లవ సినీమా థియేటర్ వెనుక, పోస్టాఫీసు, ఓంటెలనగర్, చింతమ నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టి వారిలో చైతన్యం తీసుకువచ్చారు.ఎర్రటి ఎండను కూడ లెక్క చేయకుండా ప్రచారాన్ని కొనసాగించారు.సయ్యద్ లాల్ భాష, అంకిపల్లె భువనే శ్వర్, పోకల మణి, వరికూటి నాగరాజ,మౌలా పఠాన్,వాక్చర్ల సుబ్బారావు, మారెళ్ళ రామకృష్ణ, మస్తాన్,జి మణి, పులగంటి రమణ, యామల ఈశ్వరయ్య, మంజుల,కటారు అలివేలమ్మ, సూర్యనారాయణ, గంగులయ్య, సావిత్రి, ఎద్దుల బాలచంగమ్మ, షేక్ జుబైర్, తదితరులు ప్రచార కార్యక్రమంలో ముస్లిం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉచితంగా మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం కడప చెన్నై నేషనల్ హైవే ఉమామహేశ్వర ఆలయం ట్రస్టు అధినేత బాబు సోమవారం, హైవే రోడ్డుపై వెళ్తున్న వాహనదారులకు, ప్రయాణికులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర ట్రస్ట్ అధినేత బాబు మాట్లాడుతూ అధిక ఉష్ణోగ్రత దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు వడదెబ్బ, నివారించుటకై ఉచితంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేపట్టామని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనంలో వెళ్లే వాహనదారులు ప్రతి ఒక్కరూ ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా వెళ్లాలని ఆయన అన్నారు.

బాబు పాలనలో ప్రజలకు తిప్పలు తప్పవు

విశాలాంధ్ర -మైలవరం : చంద్రబాబు పాలనలో ప్రజలకు తిప్పలు తప్పవని ఎంపిపి చెరెడ్డి సావిత్రి, చెన్నకేశవరెడ్డి, మోహన్‌రెడ్డిలు అన్నారు. సోమవారం సాయంత్రం మండలంలోని చిన్నవేనుతుర్ల, బెస్తావేముల, జంగాలపల్లె గ్రామలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి సావిత్రి, చెన్నకేశవ రెడ్డి, మోహన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రము అభివృద్ధి పథంలో నడుస్తోందని ఓర్వలేక అభివృద్ధిని అడ్డుకుంటుందని ఆరోపించారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన మేనిపెస్టో ప్రజలలో అనూహ్య స్పందన వస్తోందని తెలిపారు. మళ్ళీ సీఎం గా జగన్ను ఎన్నుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు. సీఎం జగన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలే జగన్ ను సీఎం చేయడానికి దొహద పడతాయని తెలిపారు. ఇంటింటికి వెళ్లి కడప ఎంపీ అవినాష్ రెడ్డి కి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను అభ్యరించారు. ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ మహాలక్ష్మి, మోహన్ రెడ్డి, చిన్న కొమెర్ల సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, శివగురివి రెడ్డి, మహేశ్వర రెడ్డి, రామాంజునేయులు, మౌలాలి రెడ్డి, సుబ్బనరసయ్య, భాస్కర్ రెడ్డి, నీలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రజలు వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని కడప నగర మేయర్ సురేష్ బాబు అన్నారు సోమవారం నగరంలోని 11 డివిజన్ కార్పొరేటర్ కె. లలిత, డివిజన్ ఇంచార్జ్ కె. విజయభాస్కర్ వర్మ ,ఆధ్వర్యంలో డివిజన్లోని పలు ప్రాంతాల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ప్రజలకు అన్ని విధాల మేలు జరిగేలా ఉందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో 98% పూర్తి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కడప నగరంలోని పలు ప్రాంతాలు అభివృద్ధి చెందాయి అంటే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత చేసినవే అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు మెంబర్ యానాదయ్య, బాలకృష్ణారెడ్డి, రమణ రాణా ప్రతాప్ , మనోజ్ కుమార్, కృష్ణమూర్తి, తెలుగు పులి సుబ్బమ్మ, మల్లికార్జున, ఓబు లేసు, సంధాని, మౌలాలి ,రామచంద్ర రాజు ,వెంకటరామరాజు, నాగరాజు, భాస్కర్, వైసిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేద్దాం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : జరగనున్న ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల విజయానికి అండగా నిలవడం ద్వారా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.సుధీర్‌రెడ్డి వినతి చేశారు. పురపాలిక పరిధిలోని 8వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోమారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమపథకాలు కొనసాగుతాయని ఆయన వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను ఎంపీగా అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. అంతకు ముందు కలమల్ల గ్రామానికి చెందిన అరవ మహేష్‌రెడ్డి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, అరవ లక్ష్మీనారాయణమ్మ తదితరులు ఎమ్మె ల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఆయన కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

రాజకీయం వేరు ..ఆధ్యాత్మికం వేరు

విశాలాంధ్ర - బద్వేలు : నేడు బద్వేల్‌లోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బ్రదర్ అనిల్ మాట్లాడుతూ రాజకీయం వేరని ఆధ్యాత్మికం వేరని బ్రదర్ అనిల్ స్పష్టం చేశారు. క్రీస్తు యేసు బోధనలను ప్రజలకు పంచిపెట్టే పనులకు తను ఎక్కువగా మక్కువ మోక్షం మార్గం వైపు నడిపిస్తానని, మంచి పరిపాలన కావాలంటే రాష్ట్రానికి మంచి నాయకుడు అవసరమని ప్రజలు దీనిని గుర్తిస్తారని, రాష్ట్ర ప్రజల కోసం నేనెప్పుడూ దేవునితో ప్రార్థనలు చేస్తూ ఉంటానని తెలిపారు. అదే రీతిగా పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ప్రార్థనా సహకారం ఉంటుందని క్రైస్తవ కుటుంబాల సహాయ సహకారాలు కూడా ఉంటాయని ఓ ప్రశ్నకు సమానంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సామ్యూల్ పాస్టర్ కుమార్ మిస్టర్ రాజేష్ మరియు ఇండియా కూటమి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, పెద్దలపల్లి బాలు అనిల్ కుమార్, పాల్గొన్నారు.

వైసీపీ పాలనతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర- కడప రూరల్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సోమవారం పాతకడప హరిజన వాడలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గుడిమె జయరాజు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ఇం టింటికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకు ప్రజలలో అనూహ్య స్పందన వస్తోందని మళ్ళీ సీఎంగా జగన్‌ను ఎన్నుకోవడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. వైకాపా కడప ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్ రెడ్డి, కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్‌బి అంజాద్ బాషాలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీర సుబ్బరాయుడు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో సునీతమ్మ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె పంచాయతీ పరిధిలో సోమవారం మాజీ మంత్రి వివేకా కుమార్తె డాక్టర్ సునితారెడ్డి సుడి గాలి పర్యటన చేశారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె పలు వార్డుల లో పర్యటించారు. ఈ సందర్భంగా విచ్చేసిన సునితారెడ్డికి ఆయా ప్రాంత ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఆమె తన తండ్రికి జరిగిన అన్యాయాన్ని ఆయా ప్రాంత ప్రజలకు వివరిం చారు. తండ్రిని అన్యాయంగా పొట్టనపెట్టుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కడప లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి వైఎస్ షర్మిలారెడ్డి, అలాగే పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డిల హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.

ఐదేళ్లలో అభివృద్ధి శూన్యం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో ఆక్రమణలు, దోచుకోవడాలుతప్ప అభివృద్ధి శూన్యమని రాయచోటి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత ,మరదలు సౌమ్య రెడ్డి , సోదరిలు శ్రీలత, విద్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నారాయణ రెడ్డి, పల్లి, రెడ్డివారి పల్లి ,పిఎన్ కాలనీ ,సంబేపల్లి గ్రామాలలో జడ్పిటిసి మల్లు నర్సారెడ్డి తో కలిసి ఇంటిం టా ప్రచారం నిర్వహిం చారు. రాయచోటి నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత మండపల్లి కుటుంబానిదేనని తెలిపారు ఓటర్లకు తెలిపారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని, కమలం గుర్తుపై ఓటు వేసి రాజంపేటఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి గ్రామానికి రహదారులు నిర్మిస్తామన్నారు. ప్రతి ఇంటికి తాగునీటి వసతి కల్పిస్తామని తెలియ జేశారు. నిరుద్యోగయువతకి ఉద్యోగాలు కల్పన,వర్కింగ్ ఉమెన్స్ కు ఉపాధి కల్పిస్తామన్నారు .ఈ ఐదేళ్ల కాలంలో ఏ పంచా యతీలో కూడా ఎటువం టి అభివృద్ధి జరగలే దన్నారు. ప్రతి ఏటాజాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి ఒక్క ఉద్యోగాన్ని ఇవ్వలేదని దుయ్య బట్టారు. ఐదేళ్ల కాలంలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయలేదని నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు.నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన శ్రీకాంత్ రెడ్డి అభివృద్ధి ఏమైనా చేశాడని మహిళలను ప్రశ్నించారు. అభివృద్ధి జరగక పోగా చెరువులను , గుట్టలను, కొండలను కబ్జాలు చేశారన్నారు. దోచుకో వడం దాచుకోవడం తప్ప ఎలాంటి అభివృద్ధి జరగలే దన్నారు. లబ్ధిదారులకు పేదవారికి ఎటువంటి సంక్షేమ పథకాలు ఆగవని, వైసీపీ నాయకుల దుష్ప్రచారాలను నమ్మ వద్దన్నారు. బాబు సూపర్ సిక్స్ పథకాలు గురించి ఓటర్లకు తెలియజేశారు . రాయచోటిలో టిడిపి జెండా ఎగర వేయాలంటే మీ అందరి సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చిన్న రెడ్డయ్య యాదవ్ మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు టిడిపి నాయకులు మల్లు విష్ణువర్ధన్ రెడ్డి, నూరు ఎకరాల రంగారెడ్డి,గోపీనాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, భయ్యా రెడ్డి, ఖాదర్ భాషా ,సుబ్బరాజు యాదవ్, భాస్కర్ ,శివారెడ్డి, శేఖర్ రెడ్డి, సుఖ వర్ధన్, ముదిరెడ్డి ,రామ చంద్రారెడ్డి పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

బొజ్జ రోశన్నకు గెలిపిస్తే గ్రామాన్నిఅభివృద్ధి చేస్తా

కువైట్ ఎన్నారై పాల కొండురాజశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు: బద్వేల్ మాజీ శాసనసభ్యు లు విజయమ్మ వారి తనయుడు యువ నాయకుడు బద్వేల్ నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి , ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచిరి సూర్య నారాయణ రెడ్డి ల సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో మండలానికి ఎక్కువ నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని , కువైట్ ఎన్నారైపాల కొండురాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం అట్లూరు మండలంలోని కుంభగిరిగ్రామ పంచాయతీలోని ఎస్ వెంకటాపురం గ్రామపంచాయతీ దళితవాడవాసులు ఉపాధి పనులు చేసే చోటుకు ఎంపీపీ ఇన్ఛార్జి పోతిరెడ్డి రెడ్డయ్య, లక్కిరెడ్డి నారాయణరెడ్డి, ఆధ్వర్యంలోపనిచేసే ప్రదేశాల్లో కి వెళ్లి ఎండలు తీవ్రత గురించి కూలీలకు తెలిపి పనులు చేసే ప్రదేశాల్లో త్రాగునీరు మజ్జిగ ఇస్తున్నారా లేదా అని కనుక్కున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో నికూలీలకు, రాజశేఖర్ రెడ్డిఆర్థికసహాయం తో మజ్జిగ ,మంచినీళ్లు అంద జేశారు. ఏదైనా కాలనీల లో సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే నేను సమస్యను పరిష్కరిస్తానంటూ ఉపాధి కూలీలకు భరోసా ఇచ్చారు. మే 13 జరగనున్న ఎన్నికల్లోఎన్డీఏ కూటమి బద్వేల్ నియోజకవర్గంఅభ్యర్థి బొజ్జ రోశన్న కు కమలం గుర్తుపై అలాగే పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి చలిపిరాల భూపేష్ రెడ్డి గారికి సైకిల్ గుర్తుపైఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించవలసిందిగా ఉపాధి కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో పొత్తపినరసింహ, పాత అట్లూరుఈశ్వర్ రెడ్డి పాల కొండుతిరుపాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

- రాయచోటి ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి నామినేషన్ల ఉపసంహ రణ కార్యక్రమం పూర్తిచే యడం జరిగిందని రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి రంగస్వామి తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాల యంలో రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియను రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి రంగస్వామి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా 128-రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 26.4.2024 నాటికి మొత్తం 18 మంది అభ్యర్థులు నామి నేషన్లు అర్హత సాధించగా, అందులో ముగ్గురు అభ్యర్థులు తమ వ్యక్తిగత కారణాలు వల్ల, నామినేషన్లను ఉపసంహరించుకున్నారన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేసిన అబ్దుల్ ఖదీర్ హుస్సేని సయ్యద్, గడికోట విజయ భాస్కర్ రెడ్డి, పసుపులేటి వెంకటరమణ, తమ నామినేషన్లను ఉపసంహరించు కున్నారన్నారు. కాగా చివరకు 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్లు తెలిపారు.

ఇంటింటి ప్రచారంలో విజయ జ్యోతి

విశాలాంధ్ర- బద్వేలు : బద్వేల్‌లోని నాలుగు రోడ్ల సెంటర్ నుంచి మైదుకూరు రోడ్డులో అంగళ్ళ దగ్గర వెంకటయ్య నగర్ లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని బద్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి జరగాలంటే ఒక్కసారి విజయ జ్యోతి అనే నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తా అలాగే వైఎస్ షర్మిలారెడ్డి గారికి ఎంపీకి ఓటు వేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు, మహిళలకు 8333 ప్రతినెల ఇస్తుందన్నారు. అంతేకాకుండా గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు పింఛన్ 4000 రూపాయలు వికలాంగులకు 6000 ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బద్వేలు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్యుత రాజు, రఘు రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దేశం రాష్ట్రం బాగుండాలంటే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని వైయస్ షర్మిల ఎమ్మెల్యే అభ్యర్థి టీ కే అఫ్జల్ ఖాన్ ను ఓటు వేసి ఆశీర్వదించాలని కాంగ్రెస్ నాయకులు సయ్యద్ గౌస్ పీర్ అన్నారు సోమవారం కడప నగరంలోని 43 ,44, డివిజన్ సత్తార్ కాలనీ, బాలాజీ నగర్ ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తాం. పేద కుటుంబానికి ఏడాదికి రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తాం. రూ. 5 లక్షలతో ఇల్లు కట్టించి ఇస్తాం. వృద్ధుల పింఛను రూ.4 వేలు, వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతాం. యువతకు ఉపాధి అవకాశాలు రావాలన్నా, రాష్ట్రానికి రాజధాని నిర్మించాలన్నా కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉంది. ఆంధ్రప్రదేశ్ బాగుపడాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి. కడప ఎం.పి. అభ్యర్థిగా పోటీ చేస్తున్న మన రాజన్న ముద్దుల తనయ షర్మిలమ్మని ఎంపీ గా మరియు అఫ్జల్ ఖాన్ ని ఎమ్మెల్యే గా గెలిపించాలని ఆయన కోరారు ఈ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి

విశాలాంధ్ర- రామసముద్రం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తిరిగి జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని మదనపల్లి నియోజకవర్గం వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ తెలిపారు . సోమవారం ఆయన రామసముద్రం మండలంలోని మూగవాడి కేసిపల్లి పంచాయతీలలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డితో కలిసి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై తనకు రాజంపేట ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రతి ఒక కుటుంబం లబ్ధి పొందిందని చెప్పారు ప్రజలు వైకాపా కు ఓటు వేసి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి సర్పంచ్ శ్రీనివాసరెడ్డి జడ్పిటిసి సిహెచ్ రామచంద్రారెడ్డి కన్వీనర్ నందకుమార్ రెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కృష్ణారెడ్డి ఖాదర్ రెడ్డి సచివాలయ కన్వీనర్ సిహెచ్ ప్రకాష్ వైసిపి వెంకటరమణారెడ్డి బాబు స్వామి తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం: టీడీపీ నేత రామ్మూర్తి

విశాలాంధ్ర- పీలేరు:- కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విస్తృతంగా సూపర్ సిక్స్ పథకాలతో ప్రచారం చేస్తున్నామని పీలేరు టీడీపీ సీనియర్ నాయకులు, బీసీ రాష్ట్ర సాధికారత కార్యదర్శి పురం రామ్మూర్తి తెలిపారు.సోమవారం కోటపల్లి రోడ్ చౌడేశ్వరి నగర్ బండ్లవంక లో నల్లారి కిషోర్ రెడ్డి, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి అభ్యర్థులు తరుపున ప్రచారం నిర్వహి స్తున్నమని తెలిపారు. ఈ కార్యక్రమంలోపురం రామమూర్తి, కాదర్,సురేష్, బావాజీ, మల్లిఖార్జున, ఆంజనేయులు, అశోక్, మహేష్, బాలాజీ, శేఖర్, షఫీ, వెంకటరమణ నాయక్,హరి, రెడ్డి, నరేంద్ర, అమాన్ ఉల్లా, బాబీ, నాగేంద్ర, రిజ్వాన్, బాబ్జీ, శివ, రెడ్డి హరీష్, రమేష్, గిరి, పురం రెడ్డెమ్మ, స్వర్ణ, అమరావతి, రాధ, చందన, ప్యారీ, కళావతి, రెడ్డి రాణి, రాధ తదితుర్లు పాల్గొన్నారు.

మిట్స్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్

విశాలాంధ్ర -మదనపల్లె: ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె నందు ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న వి. సాయి కుమార్‌కి కర్నూల్ లోని రాయలసీమ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టాను పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. కంప్యూటర్ విషన్ టెక్నిక్స్ ఫర్ ఫేస్ రెకగ్నిషన్ ఫ్రొం అనాజిలైఫ్ వీడియో స్ట్రీమ్ యూసింగ్ ఆర్టిఫిషల్ నూరల్ నెట్వర్క్స్ అను అంశంపై చేసిన పరిశోధనలకుగాను డాక్టరేట్ ను ప్రదానం చేసినట్లుగా తెలిపారు. వి. సాయి కుమార్ కి కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ ఎస్.రాజశేఖరన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

ప్రభుత్వ మహిళ కళాశాల ప్రాంగణంలో ఎంపిక

విశాలాంధ్ర– మదనపల్లి: ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రాంగణంలో వివిధ ప్రైవేట్ కంపెనీ వారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినిలకు ఎంపిక నిర్వహించారు. అందులో 148 విద్యార్థులు ఎన్నికయ్యారు. యంగ్ ఇండియా కడప, క్విజ్ విస్టోన్ బెంగళూరు, నిర్వహించిన ఎంపికలో చుట్టుపక్కల ఉన్న విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ రెడ్డి, సమన్వయకర్తగా నారద వహించారు. అధ్యాపకులు మహమ్మద్ అలీ వనజ పాల్గొన్నారు

కార్మిక హక్కుల పరిరక్షణ కోసం

మేడేను విజయవంతం చేయండి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర– పీలేరు :- మే 1వ తేదీన జరుగనున్న ప్రపంచ కార్మిక దినోత్సవం 138వ మేడేను అన్నమయ్య జిల్లా అంతటా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం.సాంబశివ కోరారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ పరిశ్రమల్లో,కార్ఖానాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గానికి పని గంటలు లేకుండా,కనీస సౌకర్యాలు లేకుండా శ్రమకు తగ్గ ఫలితం లేకుండా యాజమానులు కార్మికుల దగ్గర వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని పని గంటలు 10,12,24 కాకుండా 8 గంటల పనిదినాలు కావాలని శ్రమకు తగ్గ వేతనాలు ఇవ్వాలని ఎనిమిది గంటల పని, ఎనిమిది గంటల వినోదం, ఎనిమిది గంటల విశ్రాంతి కొరకు 1886 మే 1 న అమెరికాలోని చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున కార్మిక వర్గం పోరాటం, కార్మిక ప్రదర్శనలో పోలీసులు చేసిన దాడిలో ప్రాణ త్యాగాలు చేసిన ఫలితంగా 8 గంటల పనిదినాలు సంపాదించుకున్నారని తెలిపారు.తరువాత కార్మిక వర్గం పోరాటాల ఫలితంగా అనేక కార్మిక చట్టాలు సంపాదించుకున్నారని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు కార్మికుల సమస్యలు పరిష్కారానికి,కనీస వేతనాలు, పిఎఫ్,ఈయస్ఐ సాధనకోసం సమరశీల పోరాటాలు ఏఐటీయూసీ నిర్వహిస్తున్నదని తెలిపారు.కానీ నేడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా కార్మిక వర్గం సంపాదించుకున్న చట్టాలను రద్దు చేసి కార్పొరేట్ల ప్రయోజనాలు కోసం పార్లమెంటులో చట్టాలు మార్పు చేస్తూ కార్మిక శ్రమను దోచుకుంటున్నారని వారు విమర్శించారు.కార్మిక హక్కులు కావరస్తూ కార్మికోద్యమాలను పోలీసులు చేత అనిచివేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయని కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా , ప్రజాస్వామ్యం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమిద్దాం అన్నారు

వైసీపీ నుండి టీడీపీ లోకి చేరికలు

విశాలాంధ్ర-రామసముద్రం : వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి మండల కేంద్రమైన రామసముద్రం వాల్మీకి వీధికి చెందిన రాజా గాజుల నగరానికి చెందిన శంకరప్పలు సోమవారం పార్టీలో చేరినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గౌని వారి విజయ్ కుమార్ గౌడ్ తెలిపారుఈ సందర్భంగా విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ అధికారం తెలుగుదేశం పార్టీ దేనని ప్రజలు వైకాపాను ఇంటికి పంపేందుకు సిద్దంగా ఉన్నారని చెప్పారు పార్టీలోకి స్వచ్ఛందంగా నాయకులు ప్రజలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాధ రంగా ఆహ్వానించారు కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి గౌని వారి శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాసులు నాయుడు చౌడరెడ్డి చిన్న వెంకటరమణ సలీం భాష చాను తదితరులు పాల్గొన్నారు

ఘనంగా మూకల అప్పారావుకి శ్రద్ధాంజలి

విశాలాంధ్ర-పీలేరు : విజయవాడ లో వారం రోజుల క్రితం రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ నిన్న తుదిశ్వాస విడిచిన నిజాన్ని ఇప్పటికీ జీర్ణించుకోలేకపోతున్నామని మూకల అప్పారావుకి పీలేరు కు చెందిన ఉపాధ్యాయులు తాటిపర్తి గంగాధర్, ఎం రెడ్డి రమేష్ బాబు, ప్రసాద్ నాయుడు, రామ్మూర్తి,శ్రీనివాసులు,కిష్టయ్య,పచ్చల సుధాకర్ నివాళులర్పించినారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు భువి నుండి దివికేగిన ఉపాధ్యాయ ఉద్యమ కెరటం,సమాజ సేవకై పరితపిస్తూ నిరంతరం శ్రమించే సేవారత్నం, అడిగినా,అడగకపోయినా ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిసినంతనే ఎంత దూరమైనా వెళ్లి ఎవరికైనా సరే అన్ని విధాలా సహాయం చేసే నిస్వార్థ మనసు కలిగిన అప్పారావునని కొనియాడారు.

సిద్ధం సభను జయప్రదం చేయండి:హుమాయున్



విశాలాంధ్ర-పీలేరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందిందని, మరోమారు ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తధ్యమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాజీ సర్పంచ్ హుమాయున్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా,ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటరెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. . పీలేరు నియోజకవర్గంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి,ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని దశదిశాల అభివృద్ధి పథంలో నడిపించడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 30న కలికిరిలో జరిగే సిద్ధం మహాసభను ప్రతి ఇంటి నుండి సిద్ధం సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

కూటమి అభ్యర్థి కిషోర్‌కు అడుగడుగునా బ్రహ్మరథం

విశాలాంధ్ర– పీలేరు : వైసీపీ మ్యానిఫెస్టోలో ప్రవేశ పెట్టనున్న సత్తాలేని సంక్షేమ పథకాలతో సాధించేది ఏమిలేదని గతంలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయని జగన్మోహన్ రెడ్డికు ప్రజలు నమ్మి ఓట్లు వేసి పరిస్థితి లేదని,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ టీడీపీ, బిజెపి,జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిఅన్నారు.ఆయన కేవీ పల్లి మండలంలోని వంక వార వడ్డిపల్లి, దిన్నె మీద వడ్డిపల్లి,మిన్నం రెడ్డి గారి పల్లి, గోరంట్ల పల్లి, మారెళ్ల, వగళ్ల, నారమాకులపల్లి, తదితర ప్రాంతాల్లో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని ప్రచారం చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు,లాంటి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతామని అన్నారు.రాజంపేట పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్ కుమార్ రెడ్డి గెలుపు తధ్యం అంటూ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, బిజెపి, జనసేన ప్రముఖ నాయకులు అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాల్ని జయప్రదం చేశారు.

కిషోర్ కుమార్ రెడ్డికు మద్దతు పలికిన ఎన్ఆర్ఐలు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు పలువురు ఎన్ఆర్ఐలు మద్దతు పలికారు.వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాబ్ క్యాలండర్ విడుదల చేస్తాం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామంటూ బూటకపు హామీలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ఒక్క చాన్స్ అంటూ నిరుద్యో గులకు భవిష్యత్తు లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ లో ఉపాధి, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు తప్పుదోవ పడుతుంటే కనీసం కనికరం చూపించని ప్రభుత్వాలు మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు.వచ్చే ఎన్నికల్లో మరొకసారి వైసీపీ కు ఓటు వేస్తే రాష్ట్రం అప్పుల కుప్పగా మారుతుందని,మీ భూములు కూడా లాక్కుండే పరిస్థితి ఏర్పడుతుందని వారన్నారు.ఆంధ్రప్రదేశ్ లోవచ్చే నెల 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతీ యువకులకు లక్ష ఉద్యోగాలు కల్పించి తమ వంతు సహాయ సహ కారాలు అందిస్తామన్నారు. కేవీ మండలంలోని పలు గ్రామాల్లో కిషోర్ కుమార్ రెడ్డి తో పాటు ప్రచారంలో పలువురు ఎన్ ఆర్ ఐ లు పాల్గొని ఎంపీ అభ్యర్థి, కిరణ్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కిషోర్ రెడ్డి ఓటు వేసి గెలిపించాలని ప్రచారం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మధు లంకె పల్లి, వెంకట్ కోదూరి, దివాకర్ వోలేటి, ఉదయ్ ప్రకాష్, సురేష్ బాబు మాలెపాటి,పిడికిటి శ్రీనివాస్ చౌదరి, పెరుగు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి టిడిపిని ఓడించే సత్తా జైభారత్ పార్టీకే

విశాలాంధ్ర-మదనపల్లి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీన, తెలుగుదేశం పార్టీకి ఓడించే సత్తా జై భారత్ దేశం పార్టీకే ఉందని పార్టీ అభ్యర్థి మాదిని భాస్కర్ అన్నారు. సోమవారం ఆయన కురువంకలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి తిరిగి తమ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే పేదల పక్షాన పోరాడుతానని తెలిపారు. వైసిపి టిడిపికి ఓట్లు వేస్తే బిజెపికి ఓట్లు వేసినట్లేనని అన్నారు. మదనపల్లి జిల్లా ఏర్పాటు కాకపోవడానికి వైసిపి పార్టీలో ఉన్న పెద్దలేనన్నారు. టిడిపి వైసిపి అభ్యర్థులు స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే పరిస్థితి లేదన్నారు. స్వతంత్ర నిర్ణయాలు తీసుకొని అభివృద్ధిలో పెద్దపీట వేసే పార్టీ జై భారత్ భారతదేశం కాంగ్రెస్ పార్టీ అన్నారు. పేదల జీవితాల్లో వెలుగు రావాలంటే టార్చి గెలవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ఉమామహేశ్వరరావు శ్రీనివాసులు గణేష్ హెూమపతులు పాల్గొన్నారు

కడపలో కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప అసెంబ్లీ నియోజక వర్గ పరిధి లోని నగరం లోని పలు ప్రాంతాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అఫ్జల్ ఖాన్ ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రచారం ఉధృతంగా చేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ ఉపాధ్యక్షుడు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో స్థానిక మురారి నగర్ రవీంద్ర నగర్ ఇతర ప్రాంతాల్లో వేరువేరుగా కాంగ్రెస్ పార్టీ లోక్సభ అభ్యర్థి షర్మిలారెడ్డి , అఫ్జల్ ఖాన్ లకు ఓట్లు వేయాల్సిందిగా స్థానిక ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చారిత్రక అవసరమని కోరారు రాష్ట్రంలో షర్మిలారెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ ఏర్పాట్లు నిర్ణయాత్మక పాత్ర ఉంటుందని తెలిపారు ప్రజలు కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. హస్తం గుర్తుకే ఓటు వేసి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి భార్య మెజార్టీ సాధించి పెట్టాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ప్రతినెల 5000 రూపాయల పెన్షన్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు తదితర ప్రజోపయోగ కరమైన సంక్షేమ కార్యక్రమాలు అమలుకు కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో స్థానిక ప్రజలు చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు అబులహ, సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కోడూరు అసెంబ్లీ బరిలో 15 మంది పోటీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి 127 ఎస్సీ రిజర్వుడు రైల్వేకోడూరు నియోజకవర్గం ఫైనల్ అభ్యర్థుల వివరాలను సోమవారం ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారిణి బి లీలారాణి పేర్కొన్నారు. మొత్తం 33 నామినేషన్ దాఖలు కాగా అందులో 12 నామినేషన్లు పరిశీలనలో సరైన అధారాలు సమర్పించ నందున తిరస్కరించారు. 21 మంది అర్హులును గుర్తించా రు. వీరిలో 6 మంది నామినేషన్ లను ఉపసంహరిం చుకున్నారు. చివరకు 15 మంది ఎన్నికల పోటీలలో నిలిచారు. ప్రధాన పార్టీలు అయిన వైసిపి కొరముట్ల శ్రీనివాసులు, కూటమి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ గోసాల దేవి ఎన్నికల పోటీలో ఉన్నారని అదికారులు ప్రకటించారు.

వైసీపీలోకి కాంగ్రెస్ సీనియర్ నేత నజీర్ అహ్మద్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : డిప్యూటీ సీఎం అంజాద్ బాషా సమక్షంలో నజీర్ అహ్మద్ వైసీపీ కండువా సోమవారం కప్పుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసారు.షర్మిల అంతర్గతంగా బీజేపీ తో కుమ్మక్కు అయిందని టీడీపీ బీజేపీ కనుసన్నల్లోనే షర్మిల పని చేస్తోందన్నారు. షర్మిల పోటీ చేస్తే తాము మద్దతు ఇస్తామని మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి బహిరంగంగా చెప్పారన్నారు.బిటెక్ రవి సైతం షర్మిల కు మద్దతు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పీసీసీ అధ్యక్ష పదవికి షర్మిల అనర్హురాలన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు హోదా లో ఉన్నా నేరుగా నేను అధ్యక్షురాలితో మాట్లాడలేకున్నాన్నన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశ పెట్టిన 4 శాతం రిజర్వేషన్ రద్దు చేస్తామనడం దారుణమన్నారు. కార్యకర్తలందరూ షర్మిల వ్యవహారం తీరుపై నిరుత్సాహం గా ఉన్నారన్నారు. ఆమెను వెంటనే కాంగ్రెస్ అధిష్టానం తొలగించాలని డిమాండ్ చేశారు. సీనియర్ నేతగా తనకు జరిగిన అవమానం భరించలేక కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్ఆర్ పార్టీ లోకి ఎంపి అవినాష్ రెడ్డి, ఎంఎల్ఎ అంజాద్, మేయర్ సురేష్ బాబు ల ఆధ్వర్యంలో చేరడం జరిగింది అన్నారు. రాష్ట్ర అభివృద్ధి జగన్ తోనే సాధ్యమన్నారు. తనకు జరిగిన అన్యాయం ఏ కార్యకర్తకు, నాయకులకు జరగకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పార్టీ లోకి చేరారు.

డ్యూయల్ డిగ్రీ అవకాశాన్ని వినియోగించుకోండి

విశాలాంధ్ర-కడప వైవీయూ : ఒకే విద్యా సంవత్సరం లో రెండు డిగ్రీలు చదువుకునే అద్భుత అవకాశం నేటి విద్యార్థులకు ఉద్యోగులకు అన్ని వర్గాలకు ఉందని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం వైవియూలోని సెనేట్ హాల్లో దూర విద్యా సంచాలకులు ప్రొఫెసర్ కే కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రెగ్యులర్, ఆన్లైన్, దూరవిద్య కోర్సుల్లో సమానమేనన్నారు. ప్రభుత్వం కూడా మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రెగ్యులర్ కోర్సుల తీరులోనే మిగిలిన వాటికి సెమిస్టర్ విధానం అమలవుతుందన్నారు. జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం విద్యార్థి కేంద్రీకృతంగా విద్య వచ్చింద న్నారు. ప్రతి విద్యార్థి డిగ్రీ పీజీ రెగ్యులర్ కోర్సులతో పాటు దూరవిద్య కోర్సులను ఒకే అకడమిక్ ఇయర్లో చదువుకోవచ్చు అన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల్లో రెండిటికీ సమాన విలువ ఉంటుందన్నారు. ప్రిన్సిపల్ ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ డ్యూయల్ డిగ్రీ చదువుకునే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. వైవియూలో లభించే దూర విద్య కోర్సులకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. దూరవిద్య సంచాలకులు ప్రొఫెసర్ కె కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైవియూలో అందుబాటులో ఉన్న 8 కోర్సుల గురించి వివరించారు. ఫిజికల్ మోడ్, ఓడిఎల్ విధానం ఆన్లైన్ స్టడీ గురించి వివరించారు. హ్యుమానిటీస్ డీన్ ప్రొఫెసర్ రామ ప్రసాద్ రెడ్డి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపికి పెరుగుతున్న ప్రజాదరణ

విశాలాంధ్ర - సుండుపల్లె : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలో సంక్షేమ పథకాలు అమలు అభివృద్ధితో రోజు రోజుకు ప్రజాదారణ పెరుగుతొందని యర్రపురెడ్డి అజయ్ రెడ్డి, గాలివీటి మదన్ రెడ్డిలు పేర్కొన్నారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట శాసనసభ ఆకెపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిల తెలిపే లక్ష్యంగా రాజంపేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్రపురెడ్డి అజయ్ రెడ్డి మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు అజంతరాణి జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరం రెడ్డిలు పేర్కొన్నారు పాటు మండల నాయకులతో కలసి ముదంపాడు పంచాయితీలోని గ్రామాలు ముదుం పాడు క్రాస్,ముదుంపాడు కస్పా,బిడికి, కందలోల్లపల్లి, ఆరోగ్య పురం,నగిరి,గుట్టపల్లె తాండ,గోపాల కృష్ణాపురం, బంగ్లా హరిజనవాడ,పించ, హరిజనవాడ, కురవపల్లి గ్రామాలలో సోమవారం పర్యటించారు.యర్రపరెడ్డి అజ య్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందిం చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని ఆదరించి వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఆపార్టీ నాయకులు ఓటర్లను కోరారు జగనన్న చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకుని. 2024 వైసీపీ మేనిఫెస్టో ను ప్రజల్లోకి తీసుకొని పోయి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పీటిసి ఇస్మాయిల్, మధుసూదన్ రెడ్డి, రహమాన్ ఖాన్, నాగేశ్వర, భానుప్రకాష్ రెడ్డి, పెద్దిరెడ్డి, మహేశ్వర రెడ్డి, రామాంజులు, భాస్కర, బంగారుస్వామి, అశోక్, మునుస్వామి నాయుడు, ఆర్ వెంకటరమణ, వేణుగోపాల్, నాయుడు, రెడ్డప్ప నాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుండుపల్లెలో అట్టహాసంగా టీడీపీ రోడ్ షో

విశాలాంధ్ర - సుండుపల్లె : ఎన్నికలలో భాగంగా మండల కేంద్రమైన సుండుపల్లె లో తెదేపా ఆధ్వర్యంలో కూటమి పార్టీల నాయకులు అట్టహాసంగా రోడ్ షో నిర్వహించారు.రాజంపేట శాసనసభ తెదేపా అభ్యర్థి సుగవాసి బాల సుబ్రమణ్యం,పార్లమెంట్ అభ్యర్థి మాజీ ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి లకు మద్దతుగా సోమవారం చేపట్టిన రోడ్ షో కు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా తరలి రావడంతో కూటమి నాయకులలో ఆనందం వ్యక్తమవుతోంది.తెదేపా చేపట్టిన రోడ్ షో సుండు పల్లె రాయవరం రోడ్ లో నీ బైరాగుట్ట సమీపంనుంచి రాయచోటి మార్గంలోని తెదేపా కార్యాలయం వరకు కొనసాగింది. ఈ రోడ్ షో ఆద్యంతం తెదేపా అభ్యర్థి బాల సుబ్రమణ్యం రోడ్డుకు ఇరువైపులా వున్న ప్రజలకు ,దుకాణ దారులు,మిద్దెలపై వున్న మహిళలకు,వాహనాలలో వెళ్లేవారికి అభివాదం చేస్తూ రోడ్ షో లో ముందుకు వెళ్లారు. రోడ్ షో ఆద్యంతం దప్పు శబ్దాలు, బాణా సంచా పేలుళ్ల ,తెదేపా జిందాబాద్ లతో కొనసాగింది.

మైనారిటీ సెల్ అధ్యక్షునిగా నవాజ్ క్రిష్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మునిసిపాలిటీ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా నవాజ్ క్రిష్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సీఎం జగన్మోహన్ రెడ్డి నియమించారు. మునిసిపాలిటీ మైనారిటీ సెల్ అధ్యక్షునిగా నియమితులైన నవాజ్ క్రిష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కి, ఎంపీ మిథున్ రెడ్డికి, సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ కి, మదనపల్లి నియోజక వర్గ పరిశీలకులు హబీబ్ ఖాన్ కి తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు శక్తి వంచన లేకుండా పార్టీ కోసం కృషి చేస్తానని నవాజ్ క్రిష్ తెలిపారు.

ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి

విశాలాంధ్ర-రాయచోటి: ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కోవాలని మాజీ జెడ్ పి వైస్ ఛైర్మన్ దేవనాథ్ రెడ్డి కోరారు. చిన్నమండెం మండల కేంద్రంలో కంసాల విధి, ఆర్టీ స్ట్రీట్ ,సంత బజార్, మాల పల్లి లలో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల ను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు బాబు రెడ్డి, సర్పంచు నజీర్ ఆహ మధు,ఎంపీటీసీలు ఎజాష్ అలీ ఖాన్, రమేష్,కోఆప్షన్ నెంబర్ గౌష్ సాబ్,మండల జేసి యస్ కన్వీనర్ అంజన ప్ప, వైసీపీ నాయకులు శేషా రెడ్డి,సారుల్లా, జహీర్, సుగతుళ్ళ, సాధిక్,రమణ రెడ్డి, రామచంద్ర రెడ్డి,రాజా రెడ్డి, డీలర్ రమణ, బాబులు, జావిద్,సజాద్,యహియా ఖాన్, అబ్జు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలు టిడిపిలో చేరిక

విశాలాంధ్ర- రామాపురం : రోజురోజుకూ మారుతున్న రాజకీయ పరిణామాలతో వైసీపీని వీడి టిడిపిలో వరుస చేరికలు సోమవారం రామాపురం మండలం సురకవాండ్లపల్లె రాచపల్లి పంచాయతీలోని 35 కుటుంబాలు సోమవారం టిడిపి రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు టిడిపిలో చేరిన వారిలో కుమ్మరపల్లి నుంచి కోటి రెడ్డి ఆధ్వర్యంలో రామిరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటరెడ్డి, నాగ బసిరెడ్డి, రామాంజుల రెడ్డి, పురం రవి,భాస్కర, సుభహాన్,ఎస్ నాగబసి రెడ్డి, ప్రదీప్ రెడ్డి మరియు 23 కుటుంబాలు వైసిపి పార్టీని వీడు తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. అలాగే రాచపల్లి గ్రామం నుంచి 15 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆత్మీయంగా పలకరించి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.

మార్పు కావాలంటే టీడీపీ ప్రభుత్వం రావాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప మార్పు కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలని కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్ప గారి మాధవి రెడ్డి అన్నారు సోమవారం కడప నగరంలోని 50వ డివిజన్ లోని సాయిపేట మఠం స్కూల్ నుండి ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ సంక్షేమ పథకాల గురించి, గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించడం జరిగిందనరు. రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుందని అరాచక పాలన ను మట్టు పెట్టాలంటే మన నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కడప మార్పు కావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం రావాలని కోరారు. సైకిల్ గుర్తు పై ఓటు వేసి చంద్రబాబు గారిని ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి,యువరాజ్,నవీన్,రాజ,పవన్, జనసేన నాయకులు తుంగ రమణయ్య, రవి .తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయం

ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి

విశాలాంధ్ర-పులివెందుల: రాబోవు సార్వత్రిక ఎన్నిక ల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి అభ్యర్థులు చిత్తుచిత్తుగా ఓడిపోవ డం ఖాయమని పులివెందుల అసెంబ్లీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి బీటెక్ రవి ధీమా వ్యక్తం చేశారు. పులివెం దుల పట్టణ పరిధిలోని గుంత బజార్, ఇస్లాంపురం తదితర ప్రాంతాలలో బీటెక్ రవి తో పాటు ఆయన సతీమణి మా రెడ్డి లత రెడ్డిలు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా టిడిపి మేనిఫెస్టో వివరాలను వారు గడపగడపకు తెలియజేశా రు.13వ తేదీన జరిగే ఇక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతరం బీటెక్ రవి విలేకరులతో మాట్లా డుతూ రాష్ట్రంలో అరాచక పాల న సాగుతోంద న్నారు. ముఖ్య మంత్రి జగన్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు విసుగు చెందారన్నా రు. ఈ పరిస్థితు లలో రాష్ట్ర ప్రజలు కూడా మార్పు కోరుకుంటు న్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను అప్పుల బాధ నుంచి ఆదుకునేందుకు బిజెపి, జనసేన, టిడిపిలో కూటమిగా ఏర్పడ్డాయి అన్నారు. ఈ కూటమి తరపున పులివెందుల అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా తాను అలాగే కడప లోక్ సభ టిడిపి అభ్యర్థిగా భూపేష్ రెడ్డి పోటీ చేస్తున్నామన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులతో విజయం సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ 9 గ్యారంటీలు రాష్ట్ర ప్రగతికి సోపానాలు: తులసిరెడ్డి

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు నియోజక వర్గంలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురుతుం దని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మైదుకూరులో కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములుతో కలసి తులసి రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ మ్యానిఫెస్టోలో తెచ్చిన నవరత్నాల్లో ప్రధానమైన మద్యపాన నిషేధం అమలు చేయక పోవడంతో నకిలీ రత్నంగా మారింది. ఆరోగ్యశ్రీ అనారోగ్యశ్రీ అయ్యింద న్నారు. జలయజ్ఞం మూతవేసిన యజ్ఞమైందన్నారు. అగ్రిగోల్డ్ బాధితులను పట్టించుకోలేదన్నారు. రైతు భరోసా కింద రూ.12500 ఇస్తానని ప్రకటించి రూ.5వేలు కోత పెట్టారన్నారు. పంట మార్పిడిలాగా మైదుకూరు నియోజక వర్గ ప్రజలు అటు కేంద్రం ఇటు రాష్ట్రంలోనూ మార్పు కోరుకుంటున్నారని కేంద్రంలో భాజపా, రాష్ట్రంలో వైకాపా, తెదేపా పాలన చూసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ మేలనే అభిప్రాయంతో ఉన్నారని తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు రైతాంగ వ్యతిరేక విధానాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోవడంతో వారిని ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రకటించిన గ్యారెంటీ పథకాలు రాష్ట్ర ప్రగతికి ఎంతో ఉపయోగపడ తాయన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి అందునుండి బయటపడలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. రైతులను అప్పుల ఊబి నుండి బయట పడవేసేందుకు రెండు లక్షల రూపాయల వరకు వ్యవ సాయ రుణాలను మాఫీ చేయాల ని కాంగ్రెస్ నిర్ణయిం చినది. మహిళా సాధికారత కోసం పేదరిక నిర్మూలన కోసం కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఈ పథకం కింద ప్రతి పేద కుటుంబంలో ప్రతి మహిళా ఖాతాలో నెలకు 8333 రూపాయల చొప్పున ఏడాదికి లక్ష రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం వేస్తుందన్నారు. 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తుందన్నారు 5 లక్షల రూపాయలతో పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తుందన్నారు. వృద్ధులకు వితంతువులకు నెలకు 4000 రూపాయలు వికలాంగులకు నెలకు 6000 రూపాయలు నెల మొదటి రోజునే ఇంటి వద్దనే ఇవ్వటం జరుగుతుందన్నారు. ఖాళీగా ఉన్న 2.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నిర్మూలించడం జరుగుతుందన్నారు. ఐదు గ్యారెంటీలతో కర్ణాటకలో 6 గ్యారెంటీ లతో తెలంగాణలో అధికారంలోకి వచ్చినట్లే తొమ్మిది గ్యారెంటీలతో ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తులసి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు కాంగ్రెస్ పార్టీ కడపజిల్లా మాజీ మహిళా అధ్యక్షురాలు శ్యామలమ్మ శంకర్ అమర్ ఉత్తన్న వేమా రాజా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

28వ డివిజన్‌లో అమీర్ బాబు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి మాధవి రెడ్డి గారిని. అఖండ మెజార్టీ గెలిపించాలని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గం ఇంటి ఇంటింటికి తిరుగుతూ మరియు నారా చంద్రబాబు నాయుడు ని మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని చెప్పి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా అమీర్ బాబు కడప నగర అధ్యక్షులు శివ కొండారెడ్డి మాట్లాడుతూ కడపలో ఇప్పుడు పెద్ద సమస్య ఏమైనా ఉంది అంటే నీటి సమస్య వారానికి ఒకసారి మాత్రమే నీళ్లు వస్తున్నాయి అని ప్రజలందరూ వాపోతున్నారు గత ప్రభు త్వంలో ప్రతి రోజు నీళ్లు వచ్చేవి అని జనాలు చెబుతున్నా రు . చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మరియు మహిళలకు అమ్మబడి కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది మరియు ప్రతి మహిళ ఎక్కడికి వెళ్లిన బస్సులలో ఆర్టీసీ చార్జీలు ఫ్రీ. నిరుద్యోగ భృతి కింద ప్రతి ఒక్క యువకునికి 3000 రూపా యలు, ఇవ్వడం జరుగుతుం ది. మరియు వికలాంగులకు నెలకు 6000 పింఛను, వృద్ధులకు 4000 పింఛను ఇటువంటి మరెన్నో మంచి మంచి పథకాలు అన్ని మనకు రావాలంటే మళ్ళీ మనందరం తిరిగి నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని తప్పకుండా చేసుకోవాలని చెప్పి ఆయన ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం గాడిన పడుతుంది అని చెప్పి వీరు మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో 28 వ డివిజన్ ఇంచార్జ్ రాఘవ, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, మైనార్టీ నగర అధ్యక్షులు ఇమ్రాన్, మాసాపేట శంకరన్న , క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ ,39 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాస్ ,నరేంద్ర, నూర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతను దగా చేసిన సీఎం

విశాలాంధ్ర -మైలవరం : రాష్ట్ర ములోని నిరుద్యోగ యువతనుజాబ్ క్యాలెండర్ పేరుతో సీఎం జగన్ మోసం చేశారని టీడీపీ నేత కోడుమూరు లక్ష్మీరెడ్డి ఆరోపించారు. ఆదివారం సాయంత్రం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిశారు. అనంతరం మాజీ మంత్రి జమ్మలమడుగు కూటమి అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ చేరారు. ఈ సందర్భంగా కోడుమూరు లక్ష్మీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తోనే సాధ్యపడుతుందని తెలిపారు. టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ప్రజల్లో అనూహ్య స్పందన వస్తోందని చంద్రబాబు ను సీఎం చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా వున్నారని పేర్కొన్నారు. డియస్సి కూడా ఎన్నికల ముందు తక్కువ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుదీర్ ప్రజాధనాన్ని దోచుకొని దాచుకు న్నారని అవసరం అయితేనే ఎవరితోనైనా మాట్లాడతారని లేదంటే ఎవరిని కూడా దగ్గరకు కూడా రానీయ్యాడని ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని అందుకే రానున్న ఎన్నికలో సుధీర్ ను ఓడించడానికినియోజకవర్గం ప్రజలు సిద్ధంగా వున్నారని హెచ్చరించారు. కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి విజయానికి కృషి చేస్తానని తెలిపారు.

ఫ్యాన్‌కు గుర్తుకు ఓటు వేద్దాం

విశాలాంధ్ర-రామాపురం : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీకాంత్ రెడ్డిని మిధున్ రెడ్డి ని గెలిపించుకొని రాయచోటి జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేసిందామని మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు మండలంలోని కసి రెడ్డి గారి పల్లె గువ్వల చెరువు పంచాయతీలలో సోమవారం ముమ్మ రంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని చేసుకొని అభివృద్ధి వైపు నడిపిస్తున్న యువ నాయకులు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఎంపీ మిధున రెడ్డి లను మరొకసారి గెలిపించుకొని ముందుకు సాగుదామని ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వ నాథరెడ్డి జడ్పిటిసి రమణ ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూ టర్ సివి సుబ్బారెడ్డి మండల రైతు సలహా మండలి చైర్మన్ పెద్దిరెడ్డి. సర్పంచులు నాగభూషణ్ రెడ్డి. సూరం సుబ్బారెడ్డి. వైసీపీ నాయకులు రేఖం నారాయణ కసి రెడ్డి గారి పల్లి ఎంపీటీసీ తులసి ఉప సర్పంచ్ శివయ్య మాజీ సర్పంచ్ ఆర్లసుబ్బయ్య రఘు మహబూబ్ బాష. ఇంతియాజ్. తిమ్మారెడ్డి. గంట. వెంకటేష్.కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని వెంకట య్య నగర్ సురేం ద్ర నగర్ లో సోమవారంఇంటింటి ప్రచారంలో భాగంగా యువనేత రితేష్ రెడ్డికు టమి అభ్యర్థి బొజ్జ రోషన్న విస్తృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు గడపగడప తిరిగి కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న కమలం పువ్వు గుర్తుపై పార్లమెంట్ అభ్యర్థి భూపేష్ రెడ్డి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మునిసిపాలిటీ అధ్యక్షుడు వెంగల్ రెడ్డి బిజెపి నాయకు లు పెద్దిరెడ్డి సతీష్ రెడ్డి మైనార్టీ నాయకులు మహబూబ్ బాషా జనసేన నాయకులు రమేష్ బొమ్మన విజయ్ బిజెపి జనసేన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర- సిద్ధవటం : సిద్ధవటం మండలం కనుములోపల్లి కడప చెన్నై జాతీయ రహదారి చెక్ పోస్ట్ వద్ద సోమ వారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం రాజు, మండల ఎస్ఐ పెద్ద ఓబన్న స్థానిక పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పె క్టర్ పురుషోత్తం రాజు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కడప జిల్లా ఎస్పీ ఆదేశాల తో, డీఎస్పీ ఉత్తర్వులు మేరకు వాహనా ల్లో అక్రమ మద్యం, డబ్బు తరలి పోకుండా వాహనాలు తనిఖీ చేస్తున్నా మని ఆయన అన్నారు. పల్లె ప్రాంతాల్లో ఎటువంటి ఘర్షణలు తలెత్తకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. జరగబోయే ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి అందరూ సహకరించాలని ఆయన అన్నారు.

కూటమి గూటికి పలు కుటుంబాలు

సముచిత స్థానం కల్పిస్తాం: ఆది

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని వేంపల్లె రోడ్డుకు చెందిన సుమారు 35 కుటుంబాలు సోమవారం కూటమి గూటికి చేరాయి. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ ప్రస్తుత ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జరగనున్న ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, సైకిల్ గుర్తుపై ఓటు వేసి కడప ఎంపీగా చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పాతవారితో సమానంగా కొత్తగా పార్టీలో చేరిన వారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల బాధ్యులు మేకల జగన్‌మోహన్‌రెడ్డి, టీడీపీ మండల బాధ్యులు మాలేపాడు మోహన్‌రెడ్డి, పట్టణ బాధ్యులు సంజీవ్‌రెడ్డి, జనసేన జగదీష్‌తో పాటు సీనియర్ నేత మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మల్లు గోపాల్‌రెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.